# త్వరలో రామగుండం రైల్వే స్టేషన్ ఏరియా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం





తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్

రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

రామగుండం రైల్వేస్టేషన్ ఏరియాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి కావొచ్చింది. షాపింగ్ కాంప్లెక్స్ పైకప్పు (షెడ్) నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. ఈ నిర్మాణ పనులను స్థానిక తాజా మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు రైల్వేస్టేషన్ ఏరియా లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులలో బాగంగా గదుల నిర్మాణం పూర్తి అయినవి అని, షెడ్ నిర్మాణం పనులు ప్రారంభం అయ్యాయి అని, ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో స్థానిక చిన్న వ్యాపారులు మరియు ప్రజలు హర్షిస్తున్నారని, ఈ నిర్మాణంకు ప్రత్యేక శ్రద్ధతో సహకరిస్తున్న స్థానిక శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి, ఇంఛార్జ్ కమీషనర్ అరుణశ్రీ కి మరియు మున్సిపల్ ఇంజనీర్లకు, అధికారులకు కృతజ్ఞతలని, వీలైనంత త్వరితగతిన నిర్మించాలని, నాణ్యతను పాటించాలని కాంట్రాక్టర్ ని కోరడమైదని " అన్నారు.

# జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ సాగు పైన అవగాహనా సదస్సు

రామగుండం మండలం, రిపోర్టర్( శుభోదయం న్యూస్):



తేదీ:10.11.2025 సోమవారం రోజున జిల్లా సహకార శాఖ అధికారి కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచడం కోసం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు అగ్రికల్చర్, హార్టికల్చర్ మరియు సహకార డైరెక్టర్ల ల ఆదేశాల మేరకు వ్యవసాయ, ఉద్యాన, సహకార శాఖ,తిరుమల ఆయిల్ కెన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచడానికి ముందుకు ఎలా వెళ్లాలో చర్చించడం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని నిర్నిత గడువు లోపు శాఖలన్ని సమన్వయ పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయడం జరిగింది, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీమతి శ్రీమలా మాట్లాడుతూ మండలాల్లోని ప్రాథమిక సహకార సంఘాల సీఈవోలు చైర్మన్లు, డైరెక్టర్లు తమ వంతు బాధ్యతగా ఒక్కొక్క సహకారం సంఘం నుండి 100 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని నిర్ణీత గడువులోపు పూర్తిచేసే బాధ్యత ప్రతి సంఘం మీద ఉందని రానున్న రోజుల్లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కూడా అందుబాటులోకి వస్తుందని ప్రస్తుతానికి మార్కెట్లో ఆయిల్ ఆయిల్ ఫామ్ గెలల ధర టన్నుకు 19000 వేలకు పైగా ఉందని 2022లో ఆయిల్ పామ్ పంట వేసిన రైతులకు దిగుబడి వస్తుందని అన్నార. జిల్లా వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ శాఖ పరిధిలో వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులకు మార్గదర్శకాలు చేస్తామని మా శాఖ పరిధిలో ఉన్న 5 ఎకరాల పైన గల 10,15, 20 ఎకరాల ఉన్న రైతులు వివరాలను అందిస్తానని తెలియజేశారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సి జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేయాలని రైతులకు మొక్కలు డ్రిప్పును 90% ,80%,100% సబ్సిడీతో ప్రోత్సాహం మందిస్తుందని ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకున్న రైతులు ప్రభుత్వం తరఫున నుండి ఉద్యానవన శాఖ నుండి ఎటువంటి సహకారం నాని కైనా ఉద్యాన శాఖ సిద్ధంగా ఉందని తెలియ జేశారు, పెద్దపల్లి జిల్లాకు 2500 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం లక్ష్యంగా కేటాయించడం జరిగిందన్నారు రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త భాస్కర్ రావు మాట్లాడుతూ పామాయిల్ పంట ఎటువంటి చీడపీడలైన ఎటువంటి తుఫానులైన తట్టుకొని పెరిగే మొండి జాతి మొక్క అని ఆయిల్ ఫామ్ సాగు చేస్తూన్నా రైతులు అధిక లాభాలు పొందవచ్చని పెద్దపెల్లి జిల్లాలోని నేలలు ఆయిల్ ఫామ్ సాగుకు అత్యంత అనుకూలమని తెలియజేశారు,తిరుమల ఆయిల్ కేం కంపెనీ సీఈఓ మాట్లాడుతూ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు త్వర త్వరగా జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో సహకార శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, తిరుమల అయిల్ కంపెనీ ఫీల్డ్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో 2022 సంవత్సరంలో ఆయిల్ పామ్ పంట వేసి దిగుబడి పొందుతున్న రైతులు హాజరై తమ అనుభవాలను తెలియజేయడం జరిగింది శ్రీరాంపూర్ మండలంలోని పత్తి శ్రీనివాస్ రెడ్డి తన రెండున్నర ఎకరాలలో ఇప్పటికీ రెండు లక్షల ఇరవై ఏడు వేలు ఆదాయం పొందాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ధర్మారం నుండి బద్దం రామ్ రెడ్డి 85000 ఆదాయం పొందడం జరిగిందని తెలియజేయడం జరిగింది. తదనంతరం జిల్లా అధికారులు ఆయిల్ పామ్ రైతులను సన్మానించడం జరిగింది.

# స్పెషల్ లోక్ అదాలకును సద్వినియోగం చేసుకోండి మెదక్ జిల్లా ఎస్పీ డి..వి శ్రీనివాసరావు

మెదక్ జిల్లా, ప్రతినిధి అలా గౌడ్ (శుభోదయం న్యూస్):




లోక్ అదాలత్ ప్రజలకు త్వరగా న్యాయం అందించడానికి విలువైన అవకాశం.స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి రాజీయే రాజమార్గం జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీ ఎస్ గారు మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి. వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారు ఈ నెల 15వ తేదీన జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, తక్కువ ఖర్చుతో, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు అని వివరించారు.మెదక్ జిల్లా ఎస్పీ గారు ప్రజలకు సూచిస్తూ చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని, రాజీ అంటే విజయం వైపు దారితీసే నిజమైన మార్గమని పేర్కొన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎస్పీ గారు సూచించారు. అదే విధంగా జిల్లా పోలీసు అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, కోర్టు విధులు నిర్వర్తించే కానిస్టేబుల్‌లు మరియు ఇతర సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.తమ కేసులు లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవాలనుకునే వారు సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులను సంప్రదించాలని ఎస్పీ గారు సూచించారు.లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందుతుందని ఎస్పీ గారు అన్నారు

## ముగిసిన అందెశ్రీ అంత్యక్రియలు

ఘట్కేసర్ మండలం, రిపోర్టర్ శ్రీనివాస్(శుభోదయం న్యూస్):



ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ఘట్‌కేసర్‌లో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో ముగిశాయి. అంతిమ యాత్రలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీహెచ్, అందెశ్రీ అభిమానులు, సాహితీ ప్రియులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అంతకు ముందు అందెశ్రీ పార్థివ దేహానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళు లర్పించి ఆయన పాడెను మోశారు. ఈ సందర్భంగా రోదిస్తున్న కుటుంబ సభ్యులను ఆయన ఆప్యాయంగా అక్కున చేర్చుకుని ఓదార్చారు. రెండు నిమిషాలు పాటు అందరూ మౌనం పాటించగా పోలీసులు గాల్లోకి మూడు రౌండ్ల పాటు గౌరవ సూచికంగా కాల్పులు జరిపారు.అనంతరం అందెశ్రీ పార్థివ దేహాన్ని సమాధి చేశారు.కాగా ఉదయం సీనియర్ నేత కేశవరావుతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు సీనియర్ నేత వీహెచ్‌లు అందెశ్రీ పార్థివ దేహానికి నివాళుల ర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. లాలాపేట్ నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ లోని ఎన్‌ఎఫ్‌సీ నగర్ వరకు అంతిమయాత్ర కొనసాగింది.

## శ్రీశ్రీ కళావేదిక మంచిర్యాల జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా చిప్పకుర్తి శ్రీనివాస్ నియామకం

మంచిర్యాల జిల్లా(శుభోదయం న్యూస్):



మంచిర్యాల జిల్లాకు చెందిన ప్రముఖ చిత్రకారులు, చిత్రకళా ఉపాధ్యాయులు, చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులైన చిప్పకుర్తి శ్రీనివాస్ ను శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈవో కళారత్న శ్రీకత్తిమండ ప్రతాప్‌గారు మంచిర్యాల జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా నియమించారు. శ్రీనివాస్ తను చిత్రకళలో చేస్తున్న సేవలను గుర్తించి పదవి బాధ్యతలు అప్పగించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీశ్రీ కళావేదిక మంచిర్యాల జిల్లా సాంస్కృతిక విభాగానికి మరింత మంచి గుర్తింపు తెస్తానని ఈ అవకాశం ఇచ్చిన శ్రీశ్రీ కళావేదిక సీఈవో కత్తిమండ ప్రతాప్ గారికి మరియు ఈశ్వరీ భూషణం జాతీయ అధ్యక్షురాలు, కట్ల భాగ్యలక్ష్మి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీశ్రీ కళావేదిక టీం అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. శ్రీనివాస్ కు పలువురు ప్రముఖులు, కళాకారులు అభినందనలు తెలిపారు...

## ఫీ రియంబర్స్మెంట్ కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న డిగ్రీ కళాశాలలు

గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్):









గోదావరిఖని ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల వ్యవహార శైలి పర్మిషన్ ఇవ్వని చోట పర్మిషన్స్ తీసుకొని కాలేజీలు నడుపుతున్నారు. డిగ్రీ కళాశాలల పక్కన లాడ్జిలు, హొటల్స్ కల్వర్ట్స్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. అదే విధంగా కొన్ని కాలేజీలలో 80% ల్యాబ్స్ ఉండవు ప్రాక్టికల్స్ ఉండవు స్టూడెంట్స్ ఉండలేకున్నా బయోమెట్రిక్ విధానం అమలు చేస్తున్నప్పటి కీ స్టూడెంట్స్ యొక్క ఫేక్ అటెండెన్స్ ని చూపిస్తూ కళాశాలలు నడుపుతున్నారు. డిగ్రీ అండ్ పీజీ కళాశాలలకి ఒకే ఫ్యాకల్టీ ని వాడుతున్నారు.పీజీ కళాశాలకు వేరే ఫ్యాకల్టీ నీ నియమించాలని నిబంధనలు ఉన్నా కూడా దీనికి విరుద్ధంగా నిర్వహిస్తున్నారు.విద్యార్థుల యొక్క అడ్మిషన్లు 200 ,300 మంది విద్యార్థులు ప్రతి రోజు హాజర్ శాతం చూపిస్తున్నారు. కానీ కలశాలకు వచ్చే విద్యార్థులు మాత్రం 20 నుండి 30 మంది మాత్రమే విద్యార్థులు హాజరవు తున్నారు.కళశాలలో సరైన స్టాఫ్ ఉండడం లేదు పాఠాలు చెప్పేవారు ఉండరు సర్టిఫికెట్స్ కూడా ఫేక్ సర్టిఫికెట్స్ చూపిస్తూ విద్యాసంస్థలను నడిపిస్తున్నారు. వీటిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వ ఉన్నత అధికారుల కు, యూనివర్సిటీ అధికారులు దృష్టి పెట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.పెద్దపల్లి జిల్లాలోనీ డిగ్రీ, పీజీ కళాశాలలు కేవలం ప్రభుత్వ ఇచ్చే ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం మాత్రమే కళాశాలలు నడుపుతున్నారు.యూనివర్సిటీ అధికారులు తక్షణమే పెద్దపల్లి జిల్లా లోని డిగ్రీ పీజీ కళాశాలలను తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కళాశాలల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు కొన్ని కళాశాలలో విద్యార్థులు లేక కళాశాల భవనాన్ని వేరే ట్యుటోరియల్ కోచింగ్ సెంటర్లకు కిరాయికి ఇస్తు నడిపిస్తున్నారు.

# ఘనంగా ప్రపంచ ఉర్దూ మరియు జాతియ విద్యా దినోత్సవాలు వేడుకలు





**ముఖ్యఅతిథిగా హాజరైన రామగుండం ఎంఈఓ జింక మల్లేశం, పారుపల్లి రాజలింగం**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్):

యం.పి.పి.యస్ గంగానగర్ ఉర్దూ మీడియం, గోదావరి ఖని పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు నిఖిత్ ఫాతిమా అద్యక్షతన ఘనంగా ప్రపంచ ఉర్దూ దినోత్సవం మరియు జాతియ విద్యా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి జింకా మల్లేశం ప్రతి ఆహ్వానితులుగా సీనియర్ పాత్రికేయులు పారుపల్లి రాజలింగం హాజరయ్యారు పూర్వ ప్రాథమిక పాఠశాలను, పరేడ్ బ్యాండ్ లను ప్రారంభించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని, మహ్మద్ ఇక్బాల్ జయంతి సందర్భంగా ప్రపంచ ఉర్దూ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని వివరించారు. వారు విద్యా వ్యాప్తికి, ఉర్దూ భాషాభివృద్ధికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తు లో గొప్ప స్థాయికి చేరుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్యా ప్రాముఖ్యత పైన విద్యార్థులు నిర్వహించిన ప్రసంగాలు, పాటలు, నాటికలు, నినాదాలు అందరినీ అలరించాయి. అనంతరం సీనియర్ పాత్రికేయులు పి.రాజలింగం సార్ ని సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అమోఘం అని కొనియాడారు ముఖ్యంగా ప్రైమరీ సెక్షన్ లో ఉండే పిల్లలకి క్రమశిక్షణతో పాటు పాఠశాలకు వెళ్లాలని ఆలోచన కల్పించడం ఆ ఘనత ఈ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు నికిత్ ఫాతిమా మాకే దక్కిందని కొనియాడారు అలాగే జాతీయ విద్యా విధానం లో ప్రభుత్వం చేస్తున్న మార్పులు చేర్పులను తెలుసుకోవడం కోసం నికత్ ఫాతిమా భువనేశ్వరి వెళ్లి శిక్షణ పొంది రావడం మీకు అందరు అదృష్టమని అన్నారు అక్కడ శిక్షణ పొందిన విషయాలను మీకు నేర్పిస్తూ మీలో జాతీయ విద్యా విధానం పద్ధతులపై మీలో కనిపించడం ఎంతో ఆవశ్యకతను సంతరించుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఎం.సి చైర్మన్ సద్దాం హుస్సేన్ ఎఎపిసీ చైర్మన్ పరిపూర్ణ, నీళిమ మేడం, స్పొర్ట్స్, ఆర్ట్స్ క్రాఫ్ట్ టీచర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో పాల్గొన్న గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి





మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా కేంద్రంలో గల మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాతీయ విద్య దినోత్సవ వేడుకల్లో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ముందుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి నివాళు లర్పించారు. విద్యార్థులకు పలు బహుమతులు అందజేశారు. అనంతరం సుహాసిని రెడ్డి గారు మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా జరుపుకునే జాతీయ విద్య దినోత్సవం వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. అందరూ కలిసిమెలిసిగా ఉండాలని పాఠశాలలో విద్యకు అందరూ సమానమే అని అన్నారు.బి

## ప్రజాకవి అందెశ్రీకి అంకితం..

పరిగి రిపోర్టర్(శుభోదయం న్యూస్):



ఆధిపత్యం పై ధిక్కార స్వరం అందెశ్రీ
జన జీవన జావళీ పాట అందెశ్రీ
ఉద్యమ గీతాల ఉవ్వెత్తు కెరటం అందెశ్రీ
మట్టి ఇటుకల మందహాసం అందెశ్రీ.
గొంతు నరాలు ఉబ్బిన పాట
భూమి నుండి ఉబికిన ఊట
రణగర్జనల జడివానగా
జై బోలో అంటూ
ఉద్యమానికి ఊపందించిన పాట
పోరు పాదాలకు పరుగు నేర్పిన పాట
ఎన్ని అవార్డులు వచ్చినా
ఆర్భాటాలు లేని ఆడంబరత
ఆత్మ గౌరవం కోసం
పొందాల్సిన గుర్తింపు కోసం
రాజీ పడనీ
ఎవరినీ లెక్కచేయని ధైర్యం.
మాయమై పోతున్న మనిషి కోసం
మరుగున పడుతున్న విలువల కోసం
ఆ గొంతు ఆర్తిగా వెదికింది
హొరెత్తిన ఆ గొంతు ఆగిపోదు
అది గుండెలనిండా పాడుకునే
రాష్ట్ర గీతమై నిత్యం
తెలంగాణా తల్లి పాదాలకు
పదపదాన ప్రణమిల్లే
పిల్లల నాల్కలపై నదిలా
ప్రవహిస్తూనే ఉంటుంది.
జోహార్ అందెశ్రీ.
జోహార్ డాక్టర్ అందెశ్రీ.
అమరుడైన అందెశ్రీ కి
వినమ్రంగా నివాళి అర్పిస్తూ....

# విద్యుత్ షాక్ తో రుద్ర హొటల్ యాజమాని మృత్యువాత

రామాయంపేట (శుభోదయం న్యూస్) :



మెదక్ జిల్లా రామాయంపేట ఉమ్మడి మండలం నస్కల్ గ్రామానికి చెందిన బక్కన్నగారి లాలాగౌడ్ (53) విద్యుత్ షాక్ తగిలి మృత్యువాత పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రామాయంపేటలోని దామరచెరువు రోడ్డు సమీపంలో ఇండియన్ పెట్రోల్ పంప్ ఎదురుగా ఉన్న వారి రుద్ర హొటల్ కు మంగళవారం ఉదయం 8:50 గంటలకు లాలా గౌడ్ తో పాటు వినయ్ లు వెళ్లారని తెలిపారు. అతను తండ్రి హొటల్ శుభ్రం చేస్తుండగా షెడ్డుకు ఆనుకుని ఉన్న ఇనుప షీట్ ను పట్టుకొని విద్యుత్ షాక్ తగిలి స్పృహ కోల్పోయి కింద పడిపోయాడని పేర్కొన్నారు. బండారి వినయ్ వెంటనే తన కుమారునికి ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. వెంటనే ఘటన స్థలానికి కుమారుడు చేరుకుని తన తండ్రి అపస్మారకస్థితిలో ఉన్నట్లు గమనించాడని తెలిపారు. అనంతరం తన తండ్రిని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డ్యూటీ డాక్టర్ అతన్ని పరీక్షించి ఉదయం 9:40 గంటలకు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో మృతదేహాన్ని ఉంచారు. కుమారుడు నిఖిల్ ఇచ్చిన దరఖాస్తు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజ్ తెలిపారు.

**భారీగా తరలివచ్చిన నాయకులు స్నేహితులు**

నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో జరిగిన అయన అంత్యక్రియల్లో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సుప్రభాత రావు,పార్టీ నాయకులు సరాఫ్ యాదగిరి,రమేష్ రెడ్డి,దేమే యాదగిరి,చింతల స్వామి,శ్రీధర్ రెడ్డి,నాగరాజు,లింగం గౌడ్, కొమ్మాట సత్యనారాయణ గాండ్ల విఠల్,మున్సిపల్ మాజీ చైర్మెన్ జితేందర్ గౌడ్,భాదె చంద్రం,అహ్మద్,నిజాంపేట మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి పలు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు స్నేహితులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకొనే ఆపద్బాంధవుడు వంగ రాజేశ్వర్ రెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్):



సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన పీడిశెట్టి పర్శరాములు పెయింటింగ్ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు తను పని చేసే క్రమంలోనే గుండె పోటు తో మరణించారు.అతనిది నిరుపేద కుటుంబం తల్లిదండ్రులు కూడా చనిపోయారు తాను ఒక్కడే ఒంటరిగా ఉండేవాడు అతని అంత్యక్రియలు తన అక్క, చెల్లి వల్లే చేశారు.వారి యొక్క కుటుంబ పరిస్థితుల గురించి వంగ రాజేశ్వర్ రెడ్డి గారికి కార్మిక సంఘం వారు తెలుపగా తన వంతు సహాయంగా 5000/- రూపాయలను పంపారు మాజీ వార్డు మెంబర్లు పన్యాల వెంకట్ రెడ్డి, ఎర్రోళ్ల తిరుపతి, గ్రామ యువకులు సుగేందర్ రెడ్డి, గడ్డం వెంకటేశం, రాజు, రమేష్, రాజిరెడ్డి, కిషన్, పోచయ్య, చంద్రయ్య,తదితరులు కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి,వంగ రాజేశ్వర్ రెడ్డి గారు పంపిన 5000/- ఆర్థిక సహాయం ను వారికి అందజేశారు.

## డ్రగ్స్ కు అందరు దూరం ఉండాలి.

సిద్దిపేట జిల్లా, ప్రతినిధి(శుభోదయం న్యూస్):



పోలీస్ అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21 సందర్భంగా పోలీస్ శాఖ నిర్వహించిన మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ కు ఎలా దూరంగా ఉండవచ్చును ? అనే అంశంపై వ్యాసరచన పోటీలను అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. వ్యాసరచన పోటీలలో 250 మంది వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.ఇట్టి పోటీలలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల బక్రి చెప్యాల విద్యార్థినులైన సంకటి సిరి చందన( 9వ తరగతి విద్యార్థిని) తెలుగు మాధ్యమంలో ప్రథమ స్థానాన్ని, 10 వ తరగతి విద్యార్థిని అయిన మెడుదుల స్నేహ ఆంగ్ల మాధ్యమంలో ద్వితీయ స్థానాన్ని పొంది ఈరోజు పోలీస్ కమిషనరేట్ లో జరిగిన కార్యక్రమంలో గౌరవ పోలీస్ కమిషనర్ అయిన విజయ్ కుమార్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను స్ఫూర్తిదాయక పుస్తకాలను బహుమతిగా అందుకున్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులకు గైడ్ టీచర్ గా వ్యవహరించిన మామిడి పూర్ణచందర్ రావు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయిన దారం నాగేందర్ రెడ్డి గారితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకోవాలని అందుకు విస్తృతంగా గ్రంథ పఠనం చేయాలని, తన విద్యార్థి జీవితపు జ్ఞాపకాలను విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విధంగా ఉదాహరణలతో సహా వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు వర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించడం జరిగింది.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

**మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షులు ముజహిద్ ఆదిల్**



**జగిత్యాల :** భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివని మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షులు ముజహిద్ ఆదిల్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని తీన్ ఖని చౌరస్తా వద్ద మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా అబుల్ కలామ్ ఆజాద్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా విశేష సేవలందించి, దేశంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక చర్యలు చేపట్టారన్నారు. దేశ మహనీయుల జయంతులు, వర్ధంతులు అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు నిర్వహించకపోవడం సరికాదని, రానున్న భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని, జగిత్యాల పట్టణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ వైస్ చైర్మన్ సిరాజోద్దీన్ మన్సూర్, నాయకులు మీర్ ఖాజీం అలీ, జుబేర్ మాలిక్, రియాజ్, సోహైల్, ఖైసార్, నాజీమ్, నేహాల్, సలావొద్దీన్ మున్నా, అఫ్రోజ్, నహిద్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు

**జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు,పోలీసు జగిలాలు,బాంబ్ డిస్పోజల్ టీం తో తనిఖీలు**

**జగిత్యాల :** కేంద్ర హోం శాఖ దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించిన నేపద్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లు, జన సమూహం ఎక్కువగా ఉండే పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్, పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలో భాగంగా అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీ లు నిర్వహించారు.

